ChimataMusic.com
Patha Patala Parnasala

# కోరుకున్నాను.. నిన్నే చేరుకున్నాను

చిత్రం: మగాడు (1976)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

కోరుకున్నాను.. నిన్నే చేరుకున్నాను

నువ్వు ఊ అంటే చాలునని ఊరుకున్నాను

కోరుకున్నాను.. నిన్నే చేరుకున్నాను

నువ్వు ఊ అంటే చాలునని ఊరుకున్నాను

ChimataMusic.com
Patha Patala Parnasala

ఏనాడో నేను నీదాన్ని.. నీ హృదయానికి అనువాదాన్ని

హూ.. హూ.. హూ.. హు

కోరుకున్నాను.. నిన్నే చేరుకున్నాను

నువ్వు ఊ అంటే చాలునని ఊరుకున్నాను

చరణం 1:

ఇంత మంచి తరుణం ఇంకెందుకూ.. కవ్వింత సొగసు కాటేసేటందుకూ

ఇంత మంచి తరుణం ఇంకెందుకూ.. కవ్వింత సొగసు కాటేసేటందుకూ

ఇంత పొంగు పరువం నీకెందుకూ.. ఇంత పొంగు పరువం నీకెందుకూ.. ఊ.. ఊ

కౌగిలింతలో కమ్మేసేటందుకు

ఆరడుగులవాడివే.. ఆరిపోని వేడివే!

మంచులా.. మౌనిలా మాటాడకున్నావే

మంచులా.. మౌనిలా మాటాడకున్నావే

కోరుకున్నాను.. నిన్నే చేరుకున్నాను
నువ్వు ఊ అంటే చాలునని ఊరుకున్నాను

చరణం 2:

తొలిపొద్దు పొడిచింది ఇప్పుడే. నీకు తుదిర్ఘూము కావాలా అప్పుడే
తొలిపొద్దు పొడిచింది ఇప్పుడే. నీకు తుదిర్ఘూము కావాలా అప్పుడే
తలపురేకు విప్పింది ఇప్పుడే. తలపురేకు విప్పింది ఇప్పుడే. ఊ.. ఉ..
మరి వలపు పంట పండాలా అప్పుడే!
ఆకుమాటు పిందెవే.. అరుగు దిగని పాపవే
చింతలు.. వంతలు నీకేమి తెలుసునులే
చింతలు.. వంతలు నీకేమి తెలుసునులే

కోరుకున్నాను.. నిన్నే చేరుకున్నాను
ఆ రోజు రానీ అని ఊరుకున్నాను
కోరుకున్నాను.. నిన్నే చేరుకున్నా..ను
ఆ రోజు రానీ అని ఊరుకున్నాను
ఏనాడో నేను నీవాణ్ణి.. నీ హృదయానికి అనువాదాన్ని

కోరుకున్నాను.. నిన్నే చేరుకున్నాను

నువ్వు ఊ అంటే చాలునని ఊరుకున్నాను

ఆ రోజు రానీ అని ఊరుకున్నాను
ఊహూహూ.. ఊహూహూ.. హుహుహు

ChimataMusic.com
Telugu Patala Parnasala